ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 30.12.2024 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు శాసనసభ ప్రత్యేక సమావేశం ఈరోజు ఘనంగానివాళులర్పించింది. డాక్టర్ మన్మోహన్ సింగ్ కు భారతరత్న పురస్కారం ఇవ్వాలని శాసనసభ ఏకగ్రీవంగా కేంద్రానికి విజ్నప్తి చేసింది.
2. ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ స్మారకాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.
3. హైదరాబాద్ లో కృత్రిమ మేధ సిటీ అభివృద్ధికి మద్ధతు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి- మైక్రోసాఫ్ట్ సిఈవో సత్య నాదెళ్ళను కోరారు.
4. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ఈరాత్రి శ్రీహరి కోట నుంచి పిఎస్ఎల్వీ సి-60 రాకెట్ ద్వారా రెండు స్పాడెక్స్ ఉపగ్రహాలను ప్రయోగిస్తుంది.

...............................................

**ASSEMBLY**

దివంగత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు రాష్ట్ర శాసనసభ ప్రత్యేక సమావేశం ఈరోజు ఘనంగానివాళులర్పించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మన్మోహన్ సింగ్ మృతికి సంతాపతీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ ఏర్పాటులో డాక్టర్ "మన్మోహన్ సింగ్ కీలకపాత్ర పోషించారని అన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తామని రేవంత్‌రెడ్డి

తెలిపారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని కొనియాడారు. ఉపాధి హామీ, ఆర్టీఐ, ఎన్‌హెచ్‌ఆర్ఎంను మాజీ ప్రధాన మంత్రి ప్రారంభించారన్నారు. దివంగత నేత తెలంగాణకు ఆత్మబంధువు అని, 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన నాయకుడని తెలిపారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ కు భారత రత్న ఇవ్వాలని కోరుతూ అసెంబ్లీ తీర్మానం ఆమోదించింది. ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, రాజనర్సింహ, బి.ఆర్.ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారక రామారావుతో పాటు ఇతర పార్టీల సభ్యులు కూడా ఈ సందర్భంగా మాట్లాడారు. MSL

**కిషన్ రెడ్డి:**

మాజీ ప్రధాననమంత్రి మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని , అయితే ఆయన మరణాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందని బి జె పి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. మన్మోహన్ సింగ్ అనేక ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, అనేక అవమానాలను ఎదుర్కొని దేశానికి పదేళ్ల పాటు అందించిన సేవలను ప్రజలెవ్వరూ మర్చిపోరని ఆయన హైదరాబాద్ లో మీడియా సమావేశంలో చెప్పారు. అటల్ బిహారీ వాజ్ పేయి మాదిరిగానే, మన్మోహన్ సింగ్ కు కూడా ప్రభుత్వ లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. అలాగే అటల్ బిహారీ వాజ్ పేయికి స్మారక కేంద్రాన్ని నిర్మించినట్లుగానే.. డాక్టర్ మన్మోహన్ సింగ్ కు కూడా స్మారక కేంద్రాన్ని నిర్మించాలని ప్రధాని మోదీ ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని కిషన్ రెడ్డి చెప్పారు. (MSL)

## FLYOVRS

కొత్త సంవత్సరం వేడుకల భద్రతలో భాగంగా హైదరాబాద్ లో రేపు రాత్రి 10 గంటల తర్వాత ఫ్లైఓవర్లను మూసివేస్తారు. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు మాత్రం తగిన ఆధారాలు చూపిస్తే PVNR ఫ్లైఓవర్ మీదకి అనుమతిస్తారు. రేపు అర్ధరాత్రి 2 గంటల వరకు నగరంలో ఫ్లై ఓవర్లు మూసి ఉంటాయి. హుస్సేన్ సాగర్ చుట్టుపక్కల వాహనాల రాకపోకల పై కూడా కొన్ని ఆంక్షలు ఉన్నాయి. ఎన్ టి ఆర్ మార్గ్, పివిఎన్ ఆర్ మార్గ్, అప్పర్ ట్యాంక్ బండ్ పై రేపు

అర్ధరాత్రి 2 గంటల వరకు వాహనాల రాకపోకలను అనుమతించరు. సచివాలయం పక్కన ఉన్న మింట్ కాంపౌండ్ మార్గం కూడా మూసి ఉంటుంది. DESK

**ALLU ARJUN**

సినీ నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై తీర్పును నాంపల్లి కోర్టు ఈ రోజు వాయిదా వేసింది. ఈ కేసులో ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు....తీర్పును జనవరి 3కు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. సంధ్య థియేటర్ లో జరిగిన తొక్కిసలాట కేసులో కోర్టు గతంలో మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. DESK

**SPADEX**

అంతరిక్షంలో అంతరిక్ష నౌకల docking, undocking జరిపేందుకు సంబంధించి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చేపట్టనున్న కీలక ప్రయోగంలో భాగంగా ఈరోజు ఎస్ డి ఎక్స్ 01, ఎస్ డి ఎక్స్ 02 అనే రెండు స్పాడెక్స్ ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి ప్రయోగిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీహరికోట నుంచి ఈ రాత్రి 10 గంటల 15 సెకన్లకు ప్రయోగం జరుగుతుంది. అంతరిక్ష కక్ష్యలో రెండు అంతరిక్ష నౌకలను జోడించే ప్రక్రియ అయిన స్పేస్ డాకింగ్ కు ఈ రెండు ఉపగ్రహాలు తోడ్పడతాయని ఇస్రో తెలియజేసింది. మన దేశానికి చెందిన పిఎస్ఎల్వి రాకెట్ ఈ రెండు ఉపగ్రహాలను 476 కిలోమీటర్ల వలయ కక్ష్యలో ప్రవేశపెట్టడంతో జనవరి మొదటి వారంలో స్పేస్ డాకింగ్ ఎక్స్పరిమెంట్ స్పెడ్ ఎక్స్ కు మార్గం సుగమం చేస్తుంది. NSD

**NCC-CAMP**

సర్వధర్మ పూజతో 2025 ఎన్ సి సి గణతంత్ర దినోత్సవ క్యాంపు ఈ రోజు కొత్త ఢిల్లీలోని కరియప్ప పరేడ్ గ్రౌండ్ లో ప్రారంభమైంది. నెలరోజుల పాటు సాగే ఈ క్యాంపులో 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 2,361 మంది క్యాడెట్లు పాల్గొంటారు. వీరిలో 917 మంది బాలిక క్యాడెట్లు ఉన్నారు. ఈ సంవత్సరం అత్యధిక సంఖ్యలో బాలికలు క్యాంపుకు

హాజరవుతున్నారు. యువజన మార్పిడి కార్యక్రమంలో భాగంగా 14 మిత్ర దేశాల క్యాడెట్లు, అధికారులు కూడా పాల్గొంటున్నారు. NSD

**VOTER LIST**

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గం ఓటర్ల తుది జాబితాను జనగాం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్ వాన్ బాషా షేక్ ఈ రోజు ప్రకటించారు. ఆర్ డి వో, తహసీల్దారు, మండల పరిషత్ డెవల్మంమెంట్ అధికారి, సమీకృత జిల్లా కలెక్టరేట్, జిల్లా విద్యాశాఖాధికారి తదితర కార్యాలయాల్లో ఈ జాబితా అందుబాటులో ఉన్నదని జిల్లా కలెక్టర్ తెలియజేశారు
PTC-JGM

**DHARNA**

కాంట్రాక్ట్ లెక్చరర్లకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ 12 యూనివర్సిటీలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ వద్ద ఉన్నత విద్యామండలి ఎదుట భారీ నిరసన (మహాధర్నా) నిర్వహించారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, రెగ్యులరైజేషన్ ప్రక్రియలో జాప్యం జరిగితే వెంటనే బేసిక్ జీతం, డీఏ, హెచ్ఆర్ఏ, 3% ఇంక్రిమెంట్‌తో కూడిన పే స్కేల్‌ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.
PTC-HYD

**CPM**

తెలంగాణ ప్రయోజనాల దృష్ట్యా సింగరేణికి బొగ్గు గనుల కేటాయింపులు చేయడంలో కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి విఫలమయ్యారని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.వీరయ్య విమర్శించారు. ఈరోజు సంగారెడ్డిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీలు, రైతులు, కౌలు రైతుల సంక్షేమం కోసం సిపిఎం పోరాటానికి కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. PTC-SR

**SPL. BUSES**

సంక్రాంతి సందర్భంగా జనవరి 7 నుంచి 15 వరకు వివిధ ప్రాంతాలకు 6,432 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు టీజియస్ ఆర్‌టీసీ ప్రకటించింది. ఈ ప్రత్యేక బస్సుల్లో మహాలక్ష్మి ఉచిత రవాణా సౌకర్యం యథావిధిగా కొనసాగుతుందని టీజీఎస్‌ఆర్టీసీ స్పష్టం చేసింది. ఈ సంక్రాంతి ప్రత్యేక బస్సుల్లో ప్రయాణానికి ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయబోమని ఆర్ ట సి ఒక ప్రకటన తెలిపింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు రోజుకు 200 బస్సులు నడుపుతుండగా, పండుగ డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు మరో 100 ప్రత్యేక బస్సులను జోడించనున్నట్లు TGRTC పేర్కొంది. DESK

**TRIBAL**

ముక్కోటి ఏకాదశి సమీపిస్తున్నందున భక్తుల సందర్శనకు అనువుగా భద్రాచలంలోని గిరిజన మ్యూజియంకు సంబంధించిన అన్ని పనులను తక్షణమే పూర్తి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ రోజు ఆయన ఐటీడీఏ ఆవరణలోని గిరిజన మ్యూజియాన్ని సందర్శించి మ్యూజియం కమిటీ సభ్యులతో పెండింగ్ పనులపై చర్చించారు. PTC-BKG

**BANDI**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లుల మంజూరుకు 8శాతం నుంచి 14శాతం వరకు కమీషన్లు వసూలు చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 12,769 మంది సర్పంచ్‌లు ఉన్నారని, దాదాపు 1,300 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు ఒక్కో సర్పంచ్‌కు రూ.3 లక్షల నుంచి కోటి రూపాయల వరకు బిల్లులు చెల్లించడం లేదని విమర్శించారు.

PTC-KNR

**BODY WORN CAMERAS**

ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు పారదర్శకత, జవాబుదారీతనం పెంచడానికి రాచకొండ ట్రాఫిక్ పోలీసులు బాడీ వోర్న్ కెమెరాలను (BWC) ప్రవేశపెట్టారు. ఈ BWC లను డ్యూటీలో ఉన్నప్పుడు ట్రాఫిక్ అధికారులు ధరిస్తారు. పబ్లిక్‌తో పోలీసుల పరస్పర సంబంధాలు చర్యలను ఇవి రికార్డ్ చేస్తాయి . ఈ మేరకు  రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు ఒక అధికారిక ప్రకటనలో తెలియజేశారు.. MSL

**TTD**

తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం కోసం తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. బ్రేక్ దర్శనం కోసం వారానికి రెండు సిఫార్సు లేఖలు, 300 రూపాయల స్పెషల్ ఎంట్రీ దర్శనం కోసం వారానికి రెండు లేఖలను అనుమతించాలని ఆయన నిర్ణయించారు. DESK

**CPI**

అధికారంతో సంబంధం లేకుండా ప్రజా సమస్యల పోరాటాలతోనే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వంద సంవత్సరాలు పూర్తి  చేసుకుందని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా అన్నారు.. సీపీఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ సాయంత్రం ఆ పార్టీ శత సంవత్సరాల సభ నిర్వహించారు.. ఈ సభలో సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి తో పాటు, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ..,. కుల వివక్ష లేని సమాజంతో పాటు పనికి తగిన వేతనం, సమానత్వం కోసం సీపీఐ పార్టీ అలుపెరగని పోరాటాలు చేస్తుందని అన్నారు .ఈరోజు నుంచి ఏడాది పాటు ఉత్సవాలు జరుపుతూ, పార్టీని ప్రజల్లోకి. మరింత విస్తృతంగా తీసుకెళ్తామని అన్నారు.

PTC/NLG

**SATYA NADELLA**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మైక్రోసాఫ్ట్ సిఈవో సత్య నాదెళ్ళను ఈ రోజు హైదరాబాద్ లో కలుసుకున్నారు. హైదరాబాద్ లో కృత్రిమ మేధ సిటీ అభివృద్ధికి మద్ధతు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నారు. తెలంగాణను భౌగోళిక సాంకేతిక పరిజ్ఞానం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రేవంత్ రెడ్డి చురుకుగా పని చేస్తున్నారు. ఈ దిశగా సత్య నాదెళ్ళ తో సమావేశం ఒక ముఖ్యమైన ముందడుగా భావిస్తున్నారు. DESK



**ASSEMBLY:** The Telangana Legislative Assembly today paid rich tributes to former Prime Minister Dr Manmohan Singh. In the special session convened, the legislators urged the Centre to confer Dr Manmohan Singh with the Bharat Ratna. They also unanimously resolved to install the statue of Dr Manmohan Singh in Hyderabad for playing a key role in formation of separate Telangana state. The Assembly unanimously passed a resolution to this effect as all parties supported the government's proposal. Moving the condolence motion, Chief Minister A Revanth Reddy remembered Dr Manmohan Singh as a visionary economist and leader. He highlighted the former Prime Minister's pivotal role in transforming India's economy through policies like liberalisation, privatisation, and globalisation. He credited him with laying the foundation for India's global competitiveness and called the former Prime Minister as the architect of India's economic reforms.Several Ministers including Dy Chief Minister Mallu Bhatti Vikramarka, Ponnam Prabhakar, Komatireddy Venkat Reddy, Rajanarasimha, BRS members K T Ramarao, Harishrao, BJP floor leader Maheswar Reddy and MIM members spoke on the occasion. The legislators recalled Dr Singh's

distinguished service in various capacities, including RBI Governor, Union Finance Minister, and Prime Minister. (MSL) 18

**<u>FLYOVRS:</u>** All flyovers in Hyderabad, except the PVNR Expressway, will be closed by 10 pm tomorrow for New Year's Eve. The flyovers will remain closed till 2 am. Passengers heading to the RGI Airport, Hyderabad, will be allowed on the PVNR Expressway only after they produce valid flight tickets. Similarly, certain traffic restrictions will be in force on vehicles around Hussain Sagar. Vehicles will not be allowed on NTR Marg, PVNR Marg and Upper Tank Bund on the intervening night between Tuesday and Wednesday. The Mint compound lane adjacent to the Secretariat will be closed.(DESK)8

**<u>FIRE:</u>**The Hyderabad city recorded approximately 2,500 fire accidents this year while Telangana saw a total of 7,600 accidents resulting in over 200 fatalities and property losses worth Rs 822 crore, according to an official of the fire department. These incidents range from small apartment fires to commercial buildings, and factories among other things.(DESK) 5



**<u>ALLU ARJUN:</u>** The Nampally criminal court in Hyderabad today reserved its order till 2025 January 3,on the bail plea of actor Allu Arjun in the Pushpa 2 stampede case, which occurred on December 4. After hearing the arguments for the actor's bail, the Nampally court said that it would pronounce its order on January 3.(DESK) 4

**<u>SPADEX:</u>** The Indian Space Research Organisation is all set with its Space Docking experiment known as the SpaDex mission. Its powerhorse rocket PSLV C60 will lift off tonight from spaceport Sriharikota in Andhra Pradesh. Two satellites - SDX01 called also as Chaser and SDX02 called Target - will be placed into a 470 km circular orbit at 55 degree inclination with a local time cycle of

about 66 days. Both Target and Chaser satellites will be placed in the same orbit at a distance of 10 to 20 kms. ISRO stated that these satellites will be used for services such as space docking, formation flying, and human spaceflight. This is the 62nd mission in the PSLV series, of which 59 have been successful.(NSD) 9

**NCC-CAMP:**The NCC Republic Day Camp-2025 commenced today at the Cariappa Parade Ground in New Delhi with a Sarva Dharm Pooja. A total of 2,361 cadets from all 28 States and 8 Union Territories are taking part in a month long camp. With 917 girl cadets, this year's camp will witness the participation of highest number of girl cadets. The camp includes the participation of cadets and officers from 14 Friendly Foreign Countries (FFCs) as part of the Youth Exchange Programme.(NSD) 6

**VOTER LIST:**Jangaon District Election Officer and Collector Rizwan Basha Sheikh announced the publication of the final voter list for the Warangal-Khammam-Nalgonda Teachers' Constituency. He stated that the list has been made available for review at Revenue Divisional Offices, Tahsildar Offices, Mandal Parishad Development Offices, Mandal Education Offices, District Education Offices, the District Integrated Collectorate, and polling stations related to the Teachers' Constituency. The Collector urged registered teachers in the district to verify their details.(PTC-JGM) 8



**DHARNA:** Demanding the fulfillment of the promise made by the Chief Minister to contract lecturers, assistant professors from 12 universities organized a massive protest (Maha dharna) in front of the Higher Education Council at Masab Tank, Hyderabad. They urged the government to regularize their jobs and, in case of

delays in the regularization process, to immediately implement a pay scale with basic salary, DA, HRA, and a 3% increment.(PTC-HYD) 6

**CPM:**CPM State Executive Committee member S. Veerayya criticized Union Coal Minister Kishan Reddy, stating that he failed to secure coal mine allocations for Singareni in the interest of Telangana. Speaking to reporters in Sangareddy today, he remarked that the BRS, Congress, and BJP have failed to address the problems of the people of Telangana. He emphasized that the CPM is committed to fighting for the welfare of rural poor, agricultural laborers, farmers, and tenant farmers.(PTC-SR) 6

**SPL BUSES:** On the occasion of Sankranti, TSRTC announced that it will operate 6,432 special buses from January 7 to 15 to various destinations. TSRTC clarified that the Mahalakshmi free transportation facility will continue as usual in these special buses. It also assured that no additional charges will be collected for travel in these Sankranti special buses. TSRTC also stated that while 200 buses are currently running daily to various locations in Andhra Pradesh, another 100 special buses will be added to meet the festive demand.(DESK)

**TRIBAL:** With Mukkoti Ekadashi approaching, ITDA Project Officer B. Rahul directed the concerned officials to immediately complete all works related to the Tribal Museum in Bhadrachalam to facilitate visits by devotees. Today, he visited the Tribal Museum on the ITDA premises and discussed the pending works with the museum committee members. He instructed officials to set up welcome boards at key junctions in Bhadrachalam town to guide devotees attending the Sitarama Chandraswamy Teppotsavam and Uttara Dwara Darshan on January 9 and 10 to visit the Tribal Museum.(PTC-BKG) 8

**BANDI:** Union Minister of State for Home Affairs, Bandi Sanjay Kumar, alleged that the Congress government in the state is collecting commissions ranging from 8% to 14% for approving bills. Speaking to the media in Karimnagar, he stated that there are 12,769 sarpanches across the state, with approximately ₹1,300 crore worth of bills pending. He further mentioned that for development works carried out in villages, bills ranging from ₹3 lakh to ₹1 crore per sarpanch remain unpaid.(PTC-KNR) 6

**BODY WORN CAMERAS:** Rachakonda Traffic Police have introduced Body Worn Cameras (BWC) to enhance transparency and accountability for the enforcement officers. These BWCs will be worn by traffic officers while on duty, recording their interactions with the public and providing an objective record of events. Rachakonda Police Commissioner Sudheer Babu said in an official release said the initiative ensures that interactions between traffic officers and the public are recorded, reducing the scope for disputes and complaints. It also fosters professionalism, will encourage officers to adhere to the highest standards of behaviour while on duty. In the Rachakonda traffic force, 50 BWC have been distributed to the Enforcement Officers and all the Sub-Inspectors and Inspectors. ----MSL 11

**TTD:** AP Chief Minister Chandrababu Naidu has made a decision regarding recommendation letters from Telangana public representatives for Lord Venkateswara's darshan in Tirumala. He decided to allow two recommendation letters per week for Break Darshan and two letters per week for ₹300 Special Entry Darshan.(DESK) 4

**CPI:** Communist party of India – CPI's 100 years public meeting is being held in Nalgonda this evening. CPI State secretary Kunammeni Sambasiva Rao stated that

the Centenary celebrations of the party to continue to year long. Party national leaders D Raja, Survaram Sudhakar Reddy, and others are attending public meeting. PTC/NLG 4



**SATYA NADELLA:** Chief Minister Revanth Reddy today met Microsoft CEO Satya Nadella in Hyderabad and sought his support for development of AI City in Hyderabad. State minister Sridhar Babu and Uttam kumar Reddy and Chief Secretary Shanthi Kumari also accompanied Chief Minister. Chief Minister Revanth Reddy has been actively working to position Telangana as a Global technology hub and this meeting with Nadella marks a significant system in realising that vision. DESK 7

**HEADLINES**

1. Telangana Legislative assembly today paid rich tributes to departed former Prime Minister Dr. Manmohan Singh and unanimously urged the Centre to confer Dr. Manmohan Singh with Bharat Ratna.
2. Chief Minister Revanth Reddy today met Microsoft CEO Satya Nadella in Hyderabad and sought his support for development of AI City in Hyderabad.
3. ISRO is all set to launch PSLV C60 to night with two SpadeX satellites.
4. Union Minister of State for Home Affairs, Bandi Sanjay Kumar, alleged that the Congress government in the state is collecting commissions ranging from 8% to 14% for approving bills.

**ORDER**

ASSEMBLY- SATYA NADELLA – ISRO – CPI – CPM – NCC CAMP -

**BREAK**

BANDI – BODY WORN CAMERAS – FLYOVERS – FIRE – ALLU ARJUN – SPL BUSES – TRIBAL – DHARNA – VOTER LIST - TTD - OTHER ITEMS IF ANY......